క్లుప్తంగా

ధర్నాకు తరలిరావాలి


మాట్లాడుతున్న చంద్రమౌళి

సిరిసిల్ల అర్బన్ : ఈనెల 7న కరీంనగర్ కలెక్టరేట్ ముందు రేవా ఆధ్వర్యంలో నిర్వహించే ధర్నాకు తరలిరావాలని రేవా ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కోహెడ చంద్రమౌళి పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. 2024 మార్చి నుంచి ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులు, ఉపాధ్యాయుల ప్రయోజనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ రిటైర్డ్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ (రేవా) ఆధ్వర్యంలో ధర్నా చేపట్టన్నట్లు తెలిపారు. జిల్లా కన్వీనర్ మల్లారపు పురుషోత్తం, గద్దె జగదీశ్వరచారి, కనపర్తి దివాకర్, పరమేశ్, ధర్మ య్య, అంజయ్య, మద్దికుంట లక్ష్మణ్, తిరుపతి, వెంకటేశ్వర్లు, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసే కాంగ్రెస్‌లోకి


పార్టీలోకి ఆహ్వానిస్తున్న బాల్‌రెడ్డి

ముస్తాబాద్: స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌దే విజయమని ఆ పార్టీ మండల అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని కొండాపూర్‌కు చెందిన బీఆర్‌ఎస్ నాయకులు ఐతమ్ శ్రీనివాస్, తదితరులు శనివారం కాంగ్రెస్‌లో చేరగా వారికి కండువా కప్పి ఆహ్వానించారు. బాల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను చూసి బీఆర్‌ఎస్, బీజేపీ నాయకులు కాంగ్రెస్‌లో చేరుతున్నారన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్‌పర్సన్ తలారి రాణి, పట్టణాధ్యక్షుడు గజ్జెల రాజు, ఏఎంసీ డైరెక్టర్ క్యారం రాజు, బొందుగుల దేవిరెడ్డి, గంత రాజు, మోహన్ రెడ్డి, బషీర్, నారాయణ, శ్రీనివాస్, రామచంద్రం, తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరణ



చందుర్తి: మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిగా ముత్యాల వేణుగోపాల్‌రెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన సురేశ్ కుమార్‌ను రుద్రంగి మండలం మానాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిగా బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో గంభీరావుపేట మండలం లింగన్నపేటలో పీహెచ్‌సీలో వైద్యాధికారిగా పని చేస్తున్న వేణుగోపాల్‌రెడ్డి మండల వైద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించారు.

జెండా గద్దెలకు ముసుగులు



బోయినపల్లి: స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో బోయినపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి అనిల్ ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని బస్టాండ్ ప్రాంతంలో ఉన్న పలు జెండా గద్దెలకు శనివారం జీపీ సిబ్బంది ముసుగులు వేశారు. అలాగే పలుచోట్ల శిలాఫలకాలు, గోడ రాతలు, పోస్టర్లు కనపడకుండా చేస్తున్నారు. కారొబార్ నాగరాజు తదితరులు ఉన్నారు.

ఆర్‌ఎస్‌ఎస్ శతాబ్ది వేడుకలు

చందుర్తి: సనాతన ధర్మంతోనే విశ్వ కల్యాణమని జగిత్యాల జిల్లా సంఘచాలక్ డాక్టర్. ఆకుతోట శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండలంలోని మల్యాలలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సంఘచాలక్ ఆకుతోట శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ దేశ ఉన్నతి కోసం ఆర్‌ఎస్‌ఎస్ కృషి చేస్తుందన్నారు. హిందూ ధర్మాన్ని రక్షించుకోవాలన్నారు. రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు ఆంజనేయరావు, మల్యాల, లింగంపేట, కట్ట లింగంపేట గ్రామాల స్వయం సేవకులు, పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ చైర్మన్‌కు పరామర్శ

సిరిసిల్లటౌన్: ఇటీవల అనారోగ్యానికి గురైన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్‌ను శనివారం మంత్రి పొన్నం ప్రభాకర్ పరామర్శించారు. హైదరాబాద్ గచ్చిబౌలి కేర్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతుండగా పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు.

వ్యక్తిపై కేసు

ఎల్లారెడ్డిపేట: స్థలంలోకి అక్రమంగా ప్రవేశించి, బెరింపులకు పాల్పడ్డ వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాహుల్‌రెడ్డి తెలిపారు. దుమాలకు చెందిన చెరుకూరి మంజుల తన భూమిలో గ్రామపంచాయతీ అనుమతితో ఇల్లు నిర్మించుకుంటుంది. అదే గ్రామానికి చెందిన చెరుకు రాజేశం శుక్రవారం ఆ స్థలంలోకి ప్రవేశించి ఇంటి నిర్మాణాన్ని నిలిపివేయాలని బెదిరింపులకు పాల్పడ్డాడు. బాధితురాలి ఫిర్యాదుతో కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గుంతలరోడ్డుపై ప్రయాణం నరకం

- అధ్వానంగా కొచ్చగుట్ట తండా రోడ్డు
- బురద, గుంతలదారితో తిప్పలు
- పట్టించుకోని అధికారులు


గుంతల్లో నీరు నిలిచి అధ్వానంగా కొచ్చగుట్ట తండాకు వెళ్లే రోడ్డు

రుద్రంగి: రుద్రంగి గ్రామపంచాయతీ పరిధిలోని కొచ్చగుట్ట తండాపై అధికారులు, ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తునున్నారని తండావాసులు ఆరోపిస్తున్నారు. తండాకు వెళ్లేందుకు సరైన దారి లేక కొన్నేళ్లుగా తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఉన్న మట్టిరోడ్డు గుంతలమయం కావడంతో ప్ర యాణం నరక ప్రాయంగా మారిందని వాపోతున్నా రు. వర్షాలు పడితే చిత్తడిగా మారి అడుగు తీసి అ డుగు వేయడం కష్టంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొచ్చగుట్ట తండాకు బీటీ రోడ్డు నిర్మాణం కోసం ట్రైబల్ వెల్ఫేర్ నిధులు మంజూరైనా పనులు చేపట్టడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అ ధి కా రులు స్పందించి కొచ్చగుట్ట గిరిజన తండాకు వెళ్లేందుకు బీటీరోడ్డు వేసి మారుమూల గిరిజన తండాల అభివృద్ధికి కృషిచేయాలని వారు కోరుతున్నారు.

నిధులున్నా నిర్లక్ష్యం?

కొచ్చగుట్ట తండా రోడ్డుకు ట్రైబల్ వెల్ఫేర్ నిధులు కొన్నినెలల క్రితం రూ.కోటి 30 లక్షలు మంజూరయ్యాయి. అయినా అధికారులు కొచ్చగుట్ట తండా రోడ్డు నిర్మాణం చేపట్టకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు. దీంతో గిరిజన తండా ప్రజలు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. ఏటా రోడ్డంతా గుంతలమయమైనా పట్టించుకునే నాథుడే లేరని, వర్షాకా లంలో రోడ్డంతా బురదమయమై నడిచేందుకు వీ లులేకుండా మారడంతో తాత్కాలిక మరమ్మతులతో సరిపెడుతున్నారని తండావాసులు ఆరోపిస్తున్నారు.

బీటీరోడ్డు వేయాలి



కొచ్చగుట్ట తండానుంచి రుద్రంగికి వెళ్లేందుకు బీటీ రోడ్డు వేయాలి. గుంతలరోడ్డుపై వెళ్లేందుకు ఇబ్బందిగా ఉంది. వర్షాలు పడితే గుంతల్లో నీరు నిలుస్తుంది. రాకపోకలకు కష్టంగా ఉంది.

– గుగులోతు సుశీల, కొచ్చగుట్ట తండా

అత్యవసర సమయంలో ఇబ్బంది



మా తండాలో ఎలాంటి వసతులు లేవు. ప్రతి చిన్న పనికి రుద్రంగికే రావాలి. అత్యవసర, ఆపద సమయాల్లో రోడ్డు ఇలా ఉంటే ఎట్లా? రోడ్డు మరమ్మతు చేసి ఇబ్బందులు లేకుండా చూడాలి.

– పెద్ద మంగ్యానాయక్, కొచ్చగుట్ట తండా

నిధులు మంజూరుకాగానే పనులు ప్రారంభం



కొచ్చగుట్ట తండాకు బీటీ రోడ్డు నిర్మాణానికి ప్రపోజల్ పంపించాం. నిధులు మంజూరు కాగానే రోడ్డు పనులు ప్రారంభిస్తాం.

– మనోహర్, పీఆర్ఏఈ, రుద్రంగి

అభ్యర్థుల గెలుపునకు కృషిచేయాలి


ఎల్లారెడ్డిపేట : మాట్లాడుతున్న నర్సయ్య

ఎల్లారెడ్డిపేట: స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపునకు కార్యకర్తలు సమష్టిగా కృషిచేయాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, పార్టీ మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి అన్నారు. మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శనివారం కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 13 ఎంపీటీసీ స్థానాలకు ఒక్కో స్థానానికి ముగ్గురి చొప్పున పేర్లను నియోజకవర్గం ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డికి పంపించినట్లు తెలిపారు. సమావేశంలో ఏఎంసీ వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు గౌస్, నాయకులు రాజేందర్, మెండే శ్రీనివాస్, తిరుపతిరెడ్డి, గణపతి, లక్ష్మారెడ్డి, బాలయ్య, రవీందర్, లింగంగౌడ్, గిరిధర్‌రెడ్డి, చెన్ని బాబు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోవాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు టోని అన్నారు. మండలకేంద్రంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల జెడ్పీటీసీ జనరల్ స్థానానికి 9 మంది పేర్లు ఇచ్చారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు మండలంలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ ఒక్కో స్థానానికి ముగ్గురి పేర్లు ఇచ్చినట్లు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

ఊపందుకున్న కూల్చివేతలు



వేములవాడ: రాజన్న ఆలయ విస్తరణ పనుల్లో భాగంగా భవనాలను కూల్చివేస్తున్నారు. క్యూలైన్లు, ఎంట్రీలు దెబ్బతిన్నాయి. దీంతో వాటిని అధికారులు మూసివేశారు. విద్యుత్ సరఫరా, మైక్‌సౌండ్, కమ్యూనికేషన్ సిస్టమ్ పూర్తిగా కొంతమేర పని చేయడం లేదు. దీంతో శనివారం బ్రేక్ దర్శనాలను రద్దు చేశారు. మరికొద్ది రోజుల్లో రాజన్న ఆలయాన్ని మూసివేసి భీమేశ్వరాలయంలో భక్తులకు దర్శనాలకు అవకాశం కల్పించనున్నారు.

కార్యకర్తలు కష్టపడి పనిచేయాలి


బోయినపల్లిలో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు


తంగళ్లపల్లి: మాట్లాడుతున్న బీజేపీ మండల ఎన్నికల ఇన్‌చార్జి దుమాల శ్రీకాంత్

బోయినపల్లి: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని పార్టీ మండల అధ్యక్షుడు ఎడపల్లి పరశురామ్ పేర్కొన్నారు. మండలకేంద్రంలో శనివారం స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. పరశురామ్ మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌లపై ప్రజలు విసిగిపోయి బీజేపీ వైపు చూస్తున్నారన్నారు. సమావేశంలో మాజీ మండల అధ్యక్షుడు గుడి రవీందర్‌రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యుడు ఉదారి నర్సింహాచారి, శ్రీనివాసరెడ్డి, హరీశ్, రాజు, వెంకటేశ్, నాగరాజు, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

ముస్తాబాద్: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీదే విజయమని పార్టీ మండల అధ్యక్షుడు సొల్ల క్రాంతికుమార్ అన్నారు. మండలకేంద్రంలో కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు కాంగ్రెస్ నేరవేర్చలేదన్నారు. బీజేపీ నాయకులు దేవసాని కృష్ణ, సంతోష్‌రెడ్డి, బుచ్చెల్లి మహేశ్వరి, చిట్నేని శ్రీనివాస్‌రావు, మీస శంకర్, నందం, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురవేయాలని బీజేపీ మండల ఎన్నికల ఇన్‌చార్జి దుమాల శ్రీకాంత్ అన్నారు. మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు వెన్నమనేని శ్రీధర్ రావు ఆధ్వర్యంలో స్థానికల సంస్థల ఎన్నికలపై సమావేశం నిర్వహించారు. బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ కోల ఆంజనేయులు, మండల ప్రధాన కార్యదర్శి కోస్ని విజయ్, ఆశీర్వాద్, శ్రీనివాస్, రాజు, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

వీర్నపల్లి: మండలకేంద్రంలో బీజేపీ నాయకులతో పార్టీ మండల అధ్యక్షుడు మాలోత్ లక్పతి నాయక్ సమావేశం నిర్వహించారు. మండల ప్రధాన కార్యదర్శి పిట్ల నాగరాజు, బూత్ అధ్యక్షుడు మాలోత్ ప్రకాశ్, బోడ వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: బీజేపీ అభ్యర్థుల గెలుపునకు కార్యకర్తలు కృషిచేయాలని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతిరెడ్డి అన్నారు. మండలకేంద్రంలో స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. మండల అధ్యక్షులు రేపాక రామచంద్రారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

ఇల్లంతకుంట: ఇల్లంతకుంట మండలకేంద్రంలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలపై ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. కరీంనగర్ జిల్లా బీజేపీ నాయకులు గుజ్జ శ్రీనివాస్, నరేశ్ మాట్లాడుతూ.. మోదీ సంక్షేమ పథకాలు, కేంద్రమంత్రి సంజయ్‌కుమార్ చేసిన అభివృద్ధికి ఆకర్షితులై ప్రజలు బీజేపీ వైపు మొగ్గు చూపుతున్నారన్నారు. బీజేపీ మండల అధ్యక్షుడు అనిల్‌కుమార్, దేశెట్టి శ్రీనివాస్, మామిడి హరీశ్, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

నిర్భయంగా ఫిర్యాదు చేయండి


షీటీం సేవలపై అవగాహన కల్పిస్తున్న పోలీస్ సిబ్బంది

సిరిసిల్ల క్రైం: జిల్లాలో మహిళలు, విద్యార్థుల రక్షణకు పోలీస్‌శాఖ షీటీం పేరిట రక్షణ చర్యలు అందిస్తోందని ఎస్పీ మహేశ్ బీ గీతే పేర్కొన్నారు. వేధింపులపై మహిళలు, విద్యార్థినులు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని కోరారు. గత నెలలో వేధింపులకు పాల్పడిన పోకిరీలపై 4 కేసులు 3 పెట్టి కేసులు నమోదు చేసినట్లు వివరించారు. ఏదేని సమస్య ఉంటే 8712656425లో ఫిర్యాదుచేయాలని కోరారు.

వైన్స్ షాపునకు ఒక దరఖాస్తు

- ఇప్పటి వరకు 49 అప్లికేషన్లు

సిరిసిల్లక్రైం: జిల్లాలోని మద్యం దుకాణాలకు శనివారం ఒకే ఒక దరఖాస్తు వచ్చినట్లు ఆబ్కారీ శాఖ సీఐ శ్రీనివాస్ తెలిపారు. జిల్లాలోని మొత్తం 48 మద్యం దుకాణాలకు ఇప్పటి వరకు 49 దరఖాస్తులు దాఖలైనట్లు అధికారులు వెల్లడించారు.

యువకులకు కౌన్సెలింగ్

వీర్నపల్లి: రంగంపేటకు చెందిన ఐదుగురు యువకులు మత్తు పదార్థాలకు అలవాటు పడుతున్నారన్న సమాచారం మేరకు ఎస్సై వేముల లక్ష్మణ్ శనివారం వారికి పోలీస్‌స్టేషన్ ఆవరణలో కౌన్సెలింగ్ నిర్వహించి వదిలేశారు. ఎస్సై వారి తల్లిదండ్రులు, గ్రామస్తులతో మాట్లాడుతూ.. యువకులు చెడు వ్యసనాలకు అలవాటు పడుతున్నారన్నారు. ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన గౌడ సంఘం సభ్యులు


ఎమ్మెల్యే సత్యంతో గౌడసంఘం సభ్యులు

ఎల్లారెడ్డిపేట: కోరుట్లపేట గౌడ సంఘం అభివృద్ధికి చొప్పదండి ఎమ్మెల్యే, మేడిపల్లి సత్యం ఎస్‌డీఎఫ్ పథకం కింద రూ.10.50 లక్షల నిధులను కేటాయించారు. గౌడ సంఘం సభ్యులు, కాంగ్రెస్ మండల నాయకులు శనివారం ఎమ్మెల్యే సత్యంను మర్యాదపూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. రేవంత్ మిత్ర మండలి అధ్యక్షులు గూడ విజయ్‌రెడ్డి, గౌడ సంఘం సభ్యులు ఉన్నారు.

లడ్డూ అందజేత

వీర్నపల్లి: మండలకేంద్రంలోని దుర్గామాత మండపంలో నిర్వహించిన లక్కీడ్రాలో ముస్లిం దంపతులకు లడ్డూ, కలశం దక్కింది. దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు వారిని సన్మానించారు.

మానేరుతీరంలో కొండచిలువ సంచారం

ఎల్లారెడ్డిపేట: మండలంలోని బండలింగంపల్లి మానేరువాగు సమీపంలో రోడ్డును ఆనుకుని శనివారం రాత్రి కొండచిలువ ప్రత్యక్షమైంది. పక్షం రోజుల్లో రెండుసార్లు ఇదే ప్రాంతంలో కొండచిలువ సంచరించడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. రోడ్డు వెంట వెళ్తున్న వాహనదారులు కొండచిలువను చూసి భయాందోళనకు గురయ్యారు. కొండచిలువ సుమారు 6 నుంచి 7 మీటర్ల వరకు పొడవు ఉంటుందని వాహనదారులు తెలిపారు. మానేరు వాగు ప్రాంతంలో కొండచిలువ సంచరిస్తుండడంతో రైతులు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ సుజాత, ఎంపీడీవో సత్తయ్య కోరారు.

ఆర్థికసాయం అందజేత

ఇల్లంతకుంట: మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన పున్ని వేణు ఇటీవల మృతిచెందగా మండల అయ్యప్ప ఆలయ భక్తులు బాధిత కుటుంబానికి రూ.41 వేలు శనివారం ఆర్థికసాయంగా అందజేశారు. మృతుడికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. ఇక్కడ ఈదుల రవీందర్ రెడ్డి, మండ చక్రధర్ రెడ్డి, తదితరులున్నారు.

నివాళి

వేములవాడఅర్బన్: వేములవాడ మున్సిపల్ పరిధి నాంపల్లికి చెందిన బీఆర్‌ఎస్ మాజీ గ్రామశాఖ అధ్యక్షుడు, వేములవాడ శ్రీనివాస్ శుక్రవారం గుండెపోటుతో మృతిచెందగా శనివారం ఆయన పార్థివ దేహానికి బీఆర్‌ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు నివాళి అర్పించారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, రామతీర్థపు రాజు, నీలం శేఖర్, వాసాల శ్రీనివాస్, నిమ్మశెట్టి విజయ్ తదితరులు ఉన్నారు.

సన్మానం

సిరిసిల్ల అర్బన్: పట్టణానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు బుర్ర కృష్ణప్రసాద్‌గౌడ్ కూతురు బుర్ర భువన గ్రూప్ 2లో ప్రతిభ చాటి సిద్దిపేట కో ఆపరేటివ్ అసిస్టెంట్ రిజిస్ట్రార్‌గా ఎంపికైంది. శనివారం సిరిసిల్లలో గౌడ్ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (గోపా) జిల్లా అధ్యక్షుడు కంచర్ల అమరేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో సన్మానించారు. గోపా జిల్లా నాయకులు లక్ష్మి నారాయణగౌడ్, బాలగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, తదితరులున్నారు.


రుద్రంగి: రామకృష్ణాపూర్ పల్లెలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

సద్దుల సంబరం

రుద్రంగి: మండలకేంద్రంలో సద్దుల బతుకమ్మ సంబరాలను శనివారం ఘనంగా నిర్వహించారు. మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి ప్రధాన కూడళ్లలో పెట్టి ఆడిపాడారు. అనంతరం పోయిరా బతుకమ్మ... పోయి రావమ్మా అంటూ సమీపంలోని చెరువులో నిమజ్జనం చేశారు. వేడుకల్లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.

బహ్రెయిన్‌లో ..

ముస్తాబాద్: బహ్రెయిన్‌లో పద్మశాలీ సమాజ్ ఆధ్వర్యంలో బతుకమ్మ, దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. కొండాపూర్, సిరిసిల్ల, ముస్తాబాద్, ఎల్లారెడ్డిపేట, జగిత్యాలకు చెందిన వందలాది మంది ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఉత్సవాల్లో ఉత్తమ్మ ప్రతిభ కనబర్చిన తనకు అవార్డు అందజేశారని అభిలాష్ తెలిపారు.


రుద్రంగి : బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న విప్ ఆది శ్రీనివాస్


రుద్రంగి : బతుకమ్మ ఆడుతున్న మహిళలు


ముస్తాబాద్ : బహ్రెయిన్‌లో..


రుద్రంగి: బతుకమ్మలతో మహిళలు



ముందుకు కదలని మురుగు

సిరిసిల్ల: పట్టణంలోని బీవైనగర్–ఏకలవ్యకాలనీ మధ్యలో మురుగు కాలువలో చెట్ల ఉండటంతోపాటు చెత్త పేరుకుపోయింది. దీంతో మురుగుకాలువలోంచి నీరు ముందుకు పారడం లేదు. మున్సిపల్ అధికారులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి మురుగుకాల్వలో మురుగు పారేందుకు అడ్డుగా ఉన్న చెట్లను తొలగించాలని పలువురు కోరుతున్నారు.



ముస్తాబాద్: ముస్తాబాద్–పోతుగల్ రహదారి పక్కనే చెత్తను పారబోస్తున్నారు. చికెన్, మటన్ సెంటర్ల వ్యర్థాలను పారబోయడంతో దారి వెంట దుర్వాసన వస్తోంది. చికెన్ సెంటర్ల నిర్వాహకులు వ్యర్థాలను సంచుల్లో తీసుకొచ్చి రోడ్డుపైనే పడేస్తున్నారు. చెత్త సంచులను కుక్కలు చిందర వందర చేస్తున్నాయి. దుర్వాసనతో వాహనదారులతోపాటు సమీపంలోని ఇళ్లవారు ఇబ్బంది పడుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
రమేశ్, ఈవో, సెల్: 9866964956

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

మద్యంతాగి వాహనాలు నడపొద్దు

వీర్నపల్లి: మద్యం తాగి వాహనాలు నడపొద్దని ఎస్సై వేముల లక్ష్మణ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో వాహనాల తనిఖీ, డ్రంకెన్ డ్రైవ్ నిర్వహించారు. ఎస్సై మాట్లాడుతూ మద్యంతాగి వాహనాలు నడిపితే చర్యలు తీసుకుంటామన్నారు.